RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి191 పేజీలు 04 ఆదివారం28డిసెంబర్2025



# ప్రాజెక్టు గొప్పలు తప్ప ఏం లేదు...

మన సాక్షి గొంతుక డెస్క్ నాగర్‌కర్నూల్ జిల్లాలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన 'జనం బాట' కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, సొంత పార్టీ నేతలు చెప్పుకుంటున్న గణాంకాలపైనే విమర్శనాస్త్రాలు సంధించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో సుమారు 25 లక్షల ఎకరాల సాగు భూమి అందుబాటులో ఉండగా, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేవలం 6.5 లక్షల ఎకరాలకు మాత్రమే నీటి పారుదల సౌకర్యం కల్పించగలిగామని ఆమె కుండబద్దలు కొట్టారు. ఈ వాస్తవ పరిస్థితిని విస్మరించి, బీఆర్ఎస్ నేతలు ప్రాజెక్టు గురించి గొప్పలు చెప్పుకోవడం ఏమాత్రం సరికాదని ఆమె ఘాటుగా హెచ్చరించారు. వట్టెం రిజర్వాయర్, పంప్ హౌస్‌లను పరిశీలించిన అనంతరం ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అధికార, ప్రతిపక్ష పార్టీల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి



# బీఫామ్ ఇస్తే వాళ్లనే గెలిపించండి

మన సాక్షి గొంతుక డెస్క్ ఈయన తీరుతో ప్రజలు.. 'పాలిచ్చే బర్రెను అమ్మి, తన్నే దున్నపోతును తెచ్చుకున్నం' అని బాధపడుతున్నరు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . ఇప్పటికైనా గుర్తుపెట్టుకోండి. కేసీఆర్ ఎవరికి బీఫామ్ ఇస్తే వాళ్లనే గెలిపించండి. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ బీఫామ్ ఇచ్చిన నేతలనే గెలిపించాలె. ఎందుకంటే మీరంతా ఒక్కటేగుర్తుపెట్టుకోవాలె.. 'ఇదర్ హై కార్.. ఉదర్ సబ్ భేకార్'. కారు గుర్తు చూడాలె. ఓటెయ్యాలె. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలె' అని చెప్పారు.

# ఫిబ్రవరిలోనే తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు




మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారాకు సమయం దగ్గరపడుతోంది. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీ కాలం ముగియనుండటంతో, 2026 ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఇప్పటికే గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తి చేసిన ప్రభుత్వం, ఇప్పుడు మున్సిపాలిటీలు , మున్సిపల్ కార్పొరేషన్లలో ఎన్నికలు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఫిబ్రవరి మొదటి వారంలోనే ఈ ఎన్నికల ప్రక్రియను ప్రారంభించి ఆ నెలాఖరులోగా పూర్తి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలోనూ కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఈ నెల 28న రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ విగ్రహాల వద్ద గాంధీ చిత్రాలను పట్టుకొని నిరసన తెలియచేయాలని సూచించారు. ఈ ఆందోళన కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్రం కుట్రలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనమీదే ఉందని చెప్పారు. ఎన్నో ఉద్యమాల ఫలితంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు.

# కత్తి తీస్తే కటకటాలకే..



మన సాక్షి గొంతుక డెస్క్ ప్రపంచంలో ఎక్కడైనా పుట్టినరోజు కేకులను వేటకొడవళ్లు, తల్వార్లతో కట్ చేస్తారా అనిహోంమంత్రి వంగలపూడి అనిత ప్రశ్నించారు. నడిరోడ్లపై అకారణంగా మూగజీవాల ఉసురు తీసి బలులు, రక్తాభిషేకాలు చేశారని మండిపడ్డారు. వైసీపీ సైకో మూక వికృత చేష్టలు చూస్తుంటే మానవత్వం ఉందా లేదా అనిపిస్తోందన్నారు. అధికారం కోల్పోయిన తరువాత కూడా రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి వైసీపీ ముఠా ఎంతకైనా దిగజారుతోందని వ్యాఖ్యలు చేశారు.

# నా ధైర్యం కార్యకర్తలే...



మన సాక్షి గొంతుక డెస్క్ హిమాయత్‌నగర్ డివిజన్ కార్యకర్తలతో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సమావేశమై మాట్లాడారు. కావాలంటే తాను రాజీనామా చేసి, ఉపఎన్నికలకు వెళ్లి, భారీ మెజారిటీతో మళ్ళీ గెలుస్తానని ధీమా కూడా వ్యక్తం చేసారు. తాను ఆరుసార్లు ఎన్నికల్లో గెలిచానని, ఉపఎన్నికలకు భయపడేది లేదు అన్నారు. అయితే తన ఈ నిర్ణయం వెనుక గల కారణాలను దానం మీడియాతో పంచుకున్నారు. రాజీనామా చేయడానికి, అవసరమైతే ఉపఎన్నికల్లో పోటీ చేయడానికి తనకున్న ధైర్యం పార్టీ కార్యకర్తల నుంచే వచ్చిందని అన్నారు."రాజీనామా చేయడానికి నా ధైర్యం కార్యకర్తలే, ఉపఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా కార్యకర్తలే" అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై డిస్క్వాలిఫికేషన్ పిటిషన్లు పెండింగ్‌లో ఉండగా, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశిస్తే తాను రాజీనామాకు సిద్ధమని దానం నాగేందర్ ఇప్పటికే ప్రకటించారు

## మంత్రి సీతక్క పట్టుదల మేడారానికి కొత్త రూపం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** డిసెంబర్ 27 హైదరాబాద్ తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణం అదుతేమైన రీతిలో పునర్నిర్మాణం అవుతోంది. ఆదివాసీల సంస్కృతిని, కొయ్య దొరల వారసత్వాన్ని భావితరాలకు అందించేలా ఈ ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దుతున్నారు. స్వయంగా అడవి బిడ్డ అయిన సీతక్క మేడారాన్ని అభివ ృద్ధి చేయాలని పట్టుదలగా ప్రయత్నించి.. పనులు చేయిస్తున్నారు. దాదాపుగా ప్రతి రోజూ ఆమె పనుల గురించి ఆరా తీస్తున్నారు. వేగంగా పూర్తయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.శరవేగంగా పనులుమేడారం పునర్నిర్మాణంలో దాదాపు 4,000 టన్నులకు పైగా క ృష?శిల వినియోగిస్తున్నారు. గద్దెల ప్రాంగణాన్ని 271 చదరపు మీటర్ల విస్తీర?ంలో 46 భారీ స్తంభాలతో నిర్మిస్తున్నారు. ముఖ్యంగా భక్తులు దర్శించుకునే గద్దె చుట్టూ 8 ప్రత్యేక స్తంభాలను ఏర్పాటు చేసి, గద్దెల మధ్యలో వెదురు ఆక ృతులను ఆదివాసీ సంప్రదాయం ఉట్టిపడేలా నిర్మిస్తున్నారు. ఈ ప్రాంగణంలో సుమారు 7,000 శిల్పాలు కొయ్య తెగ సంస్క ృతిని, వారి వంశావళిని ప్రతిబింబిస్తాయి. ప్రాకార గోడలపై కొయ్యల చరిత్రను తెలిపే చిహ్నాలు, శిల్పాలను చెక్కుతున్నారు. ప్రధాన ప్రవేశ ద్వారం వద్దనే సమ్మక్క వంశానికి చెందిన 59 శిల్పాలను ప్రతిష్టించారు. మొత్తం మీద ఈ 7,000 శిల్పాలు దాదాపు 750 కొయ్య వంశాల పేర్లను సూచిస్తూ, ఒక సజీవ ఆదివాసీ విజ్ఞాన కేంద్రంగా ఈ ప్రాంగణం మారుతోంది.ఆకర్షణీయంగా భారీ తోరణాలుఆలయానికి శోభనిచ్చేలా వివిధ పరిమాణాల్లో భారీ తోరణాలను నిర్మిస్తున్నారు. ఇందులో 50 అడుగుల ఎత్తు ఉన్న ఒక ప్రధాన తోరణం, 40 అడుగుల ఎత్తు ఉన్న మూడు తోరణాలు, 30 అడుగుల ఎత్తు ఉన్న ఐదు తోరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఈ తోరణాలు భక్తులకు స్వాగతం పలకడమే కాకుండా, కాకతీయ ,ఆదివాసీ నిర్మాణ శైలుల కలయికను ప్రదర్శిస్తాయి.ప్రాచీనత దెబ్బతినకుండా అభివ ృద్ధి పనులుఈ భారీ నిర్మాణాన్ని డాక్టర్ హరిప్రసాద్ నేత ృత్వంలో 250 మంది నిపుణులైన శిల్పులు చెక్కుతున్నారు. ప్రముఖ పురావస్తు నిపుణులు ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ మోతీలాల్ పర్యవేక్షణలో ఈ పనులు జరుగుతున్నాయి. ఈ నిర్మాణ రూపకల్పనలో ,డాక్యుమెంటేషన్‌లో 15 మంది ఆర్కియాలజీ విద్యార్థులు క్రియాశీలకంగా పాల్గొని ప్రాచీనత దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అభివ ృద్ధి పేరుతో ప్రక ృతిని విస్మరించకుండా, ప్రాంగణంలోని పాత చెట్లను అలాగే సంరక్షిస్తున్నారు. అదనంగా, 12 రకాల పవిత్ర అటవీ వ ృక్షాలు, దాదాపు 140 రకాల ఔషధ మొక్కలను నాటుతూ ఒక పవిత్ర వనాన్ని ఇక్కడ తీర్చిదిద్దుతున్నారు. ఇది భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించడమే కాకుండా, అడవి తల్లితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తుంది ఈ పునర్నిర్మాణ పనులు పూర్తయితే, మేడారం కేవలం ఒక జాతర ప్రదేశంగానే కాకుండా, ప్రపంచంలోనే అతిపెద్ద 'ఆదివాసీ సాంస్క ృతిక కేంద్రం'గా గుర్తింపు పొందుతుందని ప్రభుత్వం నమ్మకంగా ఉంది.

## బిజెపి తరపున గెలిచినవార్డు నెంబర్లకు ఘనంగా సన్మానం.



**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర** ప్రతినిధి మంద అశోక్‌చింతకాని మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎలక్షన్లలో చింతకాని మండలంలో వార్డు నెంబర్లు గా గెలిచినటువంటి కోమట్ల గూడెం 9వ వార్డు పల్లపు పెద్దిరాజు కి మరియు లచ్చగూడెం గ్రామంలో 7వ వార్డుగా గెలిచిన చింతాల క ృష? కి మండల బిజెపి పార్టీ ఆఫీసులో ఘనంగా సన్మానం చేసి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు హాజరయ్యారు.ఏలూరి నాగేశ్వరరావుకి చింతకాని బిజెపి మండల పార్టీ తరపున సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సత్యనారాయణ,జిల్లా కౌన్సిలర్ సభ్యులు ఆవులూరి శ్రీనివాసరెడ్డి,ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి,సీనియర్ నాయకులు కొరిపెల్లి శ్రీను, చెన్నూరి నాగాచారి,బూత్ అధ్యక్షులు ముత్త అంజన సిద్ధార్థ,వేముల ఎల్లయ్య, పామర్తి శ్రీను,రాయల వెంకటేశ్వర్లు,దొడ్డ రామక ృష?, దొడ్డ శ్రీనివాస్,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వైపుచూస్తున్న రామగుండం ప్రజలు

### బిఆర్ఎస్ పార్టీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ..

**గోదావరిఖని.పట్టణం మన సాక్షి .గొంతుక** .సమస్యలపై పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి సమక్షంలో పలువురు చేరికలు..రామగుండం నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ వైపు కెసిఆర్ ని ముఖ్యమంత్రిగా ఎప్పుడు చూద్దామా అని ఎదురుచూస్తున్నారు. రామగుండంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న అరాచకపు పాలన చరమగీతం పాడేందుకు సన్నద్ధులై ఉన్నారని రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా చేసేందుకు ఎదురుచూస్తున్నారని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి పేర్కొన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శనివారం జరిగిన కార్యక్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను హరీష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందరరేగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా సమస్యలపై బలంగా పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ లోకి ఈ ప్రాంత(టిఆర్ఎస్.డి) కార్పొరేషన్ ప్రెసిడెంట్ నీలం బిక్షపతి తదితరులు వ్యాల్ల హరీష్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందరరేగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ... రామగుండంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజలను మానసికంగా వేధిస్తూ షాపులు ఇండ్లు కూల్చివేస్తూ అరాచక పాలన సాగి స్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో తగిన మూల్యం అధికారులు చెల్లించుకుంటారని, ఇప్పటికే రామగుండం ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు, రాష్ట్రంలో కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చూసేందుకు ఎదురుచూస్తున్నారని అన్నారు. రామగుండంలో ఎమ్మెల్యేను చిత్తుగా ఓడించేందుకు ప్రజలు నిర?యం తీసుకున్నారని, భవిష్యత్తులో ప్రజా సమస్యలపై మరింత ఉద ృతంగా పోరాడేందుకు ప్రజలు సహకరించి కలిసి రావాలని కోరారు. ఇకనుండి రామగుండంలో ఎలాంటి ఆపద వచ్చిన ఏ చిన్న షెడ్డును అభివ ృద్ధి పేరిట కూల్చివేతకు అధికారులు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు తీసుకువచ్చిన నోటీసు ఇవ్వకుండా ఇబ్బంది పరిస్తే ఎదురు తిరగాలని మీకు అండగా న్యాయపరంగా పోరాడేందుకు అండగా నిలుస్తానని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎక్కడ ఉన్న చిరు వ్యాపారులు సింగరేణి స్థలాల్లో నిర?యించుకున్నా ఇండ్లు దుకాణాలను తొలగించే అధికారం సింగరేణి కి, మున్సిపల్ అధికారులకు కూడా లేదని అన్నారు. కార్మికులు ఈ ప్రాంత అభివ ృద్ధి ద ృష్ట్యా భూమి పొరల్లోకి వెళ్ళి రక్తాన్ని చిందిస్తూ వెనుకాడకుండా దేశానికి వెలుగులు పంచుతున్నారని ఈ ప్రాంత అభివ ృద్ధికి ఇక్కడి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు క ృషి చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి, బొబ్బిలి సతీష్, మెరుగు చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, మహిళ ఉద్యమకారిణి పర్శ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీక ృష?, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, శ్రీ హరి, బోట్ల పోషం, నీలం భిక్షపతి, నడిపల్లి సాయి, ఎండీ.అతహరుద్దిన్, రహమాన్, గౌరె నర్సింగ్, గౌరె శంకర్, యువరాజ్ నేత, ఉదయ్, శ్రీనివాస్ రావు, బొడ్డుపల్లి రాజు, మోబిన్, కొండ సురేష్, పోయిల రవి, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.



### గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది తగ్గిన క్రైమ్

## గ్రాఫ్ పతనం... సజ్జనార్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** డిసెంబర్ 27 హైదరాబాద్ నగరంలో నేరాల అదుపుకు పోలీసులు బ్రేక్ వేశారని 2024 తో పోలిస్తే 2025 లో మొత్తం నేరాలు 15 శాతం తగ్గాయని కమిషనర్ ఆఫ్ పోలీస్ సజ్జనార్ తెలియజేశారు. ఆస్తి నేరాలు 28 శాతం తగ్గిందని దొంగతనాలలో పోయిన సొత్తు రికవరీలో 61 శాతం రికవరీ చేసి పోలీసులు ఘనత సాధించారని ఆయన చెప్పుకొచ్చారు. నగరవ్యాప్తంగా కట్టుదిట్టమైన నిగా సీసీ కెమెరాలు అనుసంధానంతో పాతబస్తీ నుండి హైటెక్ సిటీ వరకు శాంతిభద్రతలు పరిణవిల్లుతున్నాయని సజ్జనార్ వెల్లడించారు.5.03 లక్షల కెమెరాలు హైదరాబాద్ రక్షణ కవచాలుగా పనిచేస్తున్నాయని ఆయన అన్నారు. కాగా నగరంలో చిన్నారుల రక్షణ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారని 2025 గణాంకాల ప్రకారం ఫోక్సో కేసులు నమోదు పెరిగిన నేరస్తులకు శిక్షలు పడుతుండడంతో ఇది పోలీసులు సాధించిన విజయమేనని ఆయన అన్నారు. ఇది ఒక విధంగా బాధితులకు భరోసనీస్తుందని 2024లో 449 కేసులు నమోదు కాగా 2025 లో 568 కి పెరిగి 2025లో మొత్తం 34 మందికి శిక్షలు పడ్డాయని ఆయన తెలియజేశారు 8 మందికి జీవిత ఖైదు పడడం చెప్పుకోదగ్గ విషయమని బాధితులకు ప్రభుత్వం ద్వారా దాదాపుగా 72 లక్షల పరిహారాన్ని పోలీసులు ఇప్పిచ్చారని ఆయన అన్నారు. పోలీసులపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ఆయన అన్నారు.



## టీవీఎం ఉన్నతపాఠశాలలో

### ఘనంగా ప్రారంభమైన మాథ్స్ టాలెంట్ టెస్ట్

**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి** మంద అశోక్‌మధిర మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు తెలంగాణ మాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో మధిర టీవీఎం ఉన్నత పాఠశాల నందు శనివారం రెండు గంటలకు జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ చుంచు రామక ృష?,మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని టాలెంట్ టెస్ట్ కన్వీనర్ పఠాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలోని తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియంలలో మొదటి స్థానం మూడు స్థానాలు సాధించిన విద్యార్థులను జిల్లాకు పంపడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా గురుకుల పాఠశాలలో సాధించిన విద్యార్థులను డిసెంబర్ 30న జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ గణిత ఉపాధ్యాయులు బుసా కోటేశ్వరరావు,టిఎంఎఫ్ మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చాంద్ పాషా కిషోర్ మధిర మండల ప్రభుత్వ పాఠశాలల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మా గ్రామంలో బెల్ట్ షాపులు రద్దు చేయాలి

**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర** ప్రతినిధి మంద అశోక్‌మధిర మండలం చిలుకూరు గ్రామంలో బెల్ట్ షాపుల్లో వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చిలుకూరు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి ఎక్సైజ్ ఎస్సై సి జనార్ధన్ రెడ్డి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందరరేగా స్థానిక మహిళలు మాట్లాడుతూ గ్రామంలో మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని మద్యం బాటిళ్లపై స్టిక్కర్లు లేకుండా ఆంధ్రా నుండి మద్యం తీసుకువచ్చి చిలుకూరు గ్రామంలో అమ్ముతున్నారని ఈ మందు వల్ల గ్రామంలో ప్రతిరోజు అల్లర్లు జరుగుతున్నాయని ఈ అల్లర్లను అరికట్టాలంటే వెంటనే మద్యం అరికట్టాలని డిమాండ్ చేశారు.గ్రామంలో బెల్ట్ షాపులు పట్ల అనేక సందరాల్లో అధికారులకు పోలీసు వారికి ఎక్సైజ్ శాఖ వారికి విన్నవించినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని కాబట్టి మహిళలు పనులన్నీ వదులుకొని ఎక్సైజ్ కార్యాలయం ఎదుటకు వచ్చి ఆందోళన చేయాల్సి వచ్చిందని అన్నారు.బెల్ట్ షాపులను రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మంద సైదులు సవరం వెంకటేశ్వర్లు నిడమానురి సంగమేశ్వర రావు లగడపాటి వెంకయ్య వీరబాబు క ృష? శేషగిరి నిడమానురి సత్యం చాట్ల రమేష్ చాట్ల దాసు జానపాటి తిరుపతిరావు మల్ల వెంకట రామ మల్ల వెంకట్ రావమ్మ రేగమూడి రాణి నిడమానూరి రాజ్యలక్ష్మి రాజేశ్వరి రాయల లలితమ్మ పిక్కిలి వెంకట్ రావమ్మ క ృష? శిరీష తదితరులు పాల్గొన్నారు.



## నీళ్ల సమస్యపై ప్రత్యేక దృష్టి

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** పడమటి కేశవాపూర్ గ్రామంలో సర్పంచ్ నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రజలకు నీటి సమస్యలు లేకుండా చేయడమే ప్రధాన లక్ష్యమని సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు అన్నారు.ఎస్సీ కాలనీలో ఎనిమిదవ వార్డు నెంబర్ యాసరేని వెంకటేష్ తన వార్డులో నీటి సమస్య ఉందని ప్రమాణ స్వీకారం రోజు చెప్పగానే కాలనీలో బోరు వేస్తానని మాట ఇచ్చిన సర్పంచ్ ఎర్రొల్ల విజయ సోములు బోర్ వేసి నెరవేర్చారు. నీటి సమస్య పరిష్కారానికి గ్రామంలో మూడు బోర్లను వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, జిల్లా నాయకులు చల్ల శ్రీనివాసరెడ్డి సూచన మేరకు గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తూ నీళ్ల సమస్యను పరిష్కరించడం జరిగిందని, ఇంకా రానున్న రోజులలో ఏ సమస్య అయినా సంబంధిత అధికారులతో, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రొల్ల విజయ సోములు,పడమటి కేశవాపూర్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ తాడెం నరేందర్, వార్డ్ మెంబర్లు తో బిఆర్ఎస్ నాయకులు రాజుపేట గోపాల్, వేముల మహదేవ్,గర్నపల్లి వేణు, గంగరబోయిన రమేష్, వేముల హరీష్ ,మేకల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాపిత ధర్నాలను జయప్రదం చేయండి



బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తిమన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 27 హైదరాబాద్ రానున్న మునిసిపల్ మరియు ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలను జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యాలయం ధర్మభిక్షం భవన్ లో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా స్థాయి ముఖ్య నేతల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ధనుంజయ నాయుడు మాట్లాడుతూ... స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అటు కాంగ్రెస్ ఇటు బిజెపి రెండు పార్టీలు కూడా తీవ్రంగా బీసీలను మోసం చేశాయని, అయినప్పటికీ బీసీలు స్థానిక సంస్థలో 50% సీట్లు గెలిచి బీసీ సత్తా చాటారని, అయినప్పటికీ చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ ఇంకా సజీవంగానే ఉన్నదని,, రానున్న ఎన్నికల్లో తప్పనిసరిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి కాంగ్రెస్ పార్టీ తన నిబద్ధతను చాటుకోవాలనిబిజెపి కూడా బీసీ బిల్లుకు రాజ్యాంగ హోదా కల్పించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ డిమాండ్ పట్ల బీసీ హక్కుల సాధన సమితి గత దశాబ్ద కాలంగా రాజీలేని పోరాటం నిర్వహిస్తున్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, అందుకు తమ పోరాటాన్ని ఇలాగే కొనసాగిస్తామన్నవి, ఈనెల 29వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాలు మరియు ఆర్డీవో కార్యాలయాల ముందు బీసీ రిజర్వేషన్ సాధన కొరకై ధర్నాలు నిర్వహించి వినతిపత్రాలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశానికి సంఘం అధ్యక్షుడు దంతాల రాంబాబు అధ్యక్షత వహించగా.... బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకురాలు దేశగాని హేమలత తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 27 వార్షిక తనిఖీల్లో భాగంగా ఈ రోజు రామాయంపేట్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం డీఎస్పీ, సీఐ, ఎస్సైలు పూలమొక్కను అందజేసి ఆయనకు ఆత్మీయంగా స్వాగతం పలికారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాల స్థితిగతులు, వాటి నిర్వహణ తీరును, వాటికి సంబంధించిన కేసుల వివరాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. అలాగే సిబ్బందికి కేటాయించిన పరికరాలు, సర్వీస్ రికార్డులు, స్టేషన్ రికార్డులు, కేసు డైరీలు, పెండింగ్ కేసుల వివరాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారుమండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ ప్రజలకు సైబర్ క్రైమ్ మోసాలపై జాగ్రత్తలు, రోడ్ సేఫ్టీ నియమాలు, మహిళల భద్రత, షీ టీం సేవలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ ద్వారా పూర్తి స్థాయిలో సమాచార సేకరణ చేస్తూ ప్రజలతో మరింత మమేకం కావాలని సూచించారుకేసుల దర్యాప్తులో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వేగంగా, నాణ్యతతో విచారణలు నిర్వహించాలని, బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడి పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ బాధితులకు అండగా నిలవాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సాయంత్రం వేళల్లో వాహన తనిఖీలలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.అదేవిధంగా పోలీస్ సిబ్బంది పిల్లల చదువుల విషయమై వివరాలు అడిగి తెలుసుకొని, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పిల్లల తల్లిదండ్రులైన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. సిబ్బంది విధులతో పాటు కుటుంబ బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంట తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎసై బాలరాజు, సిబ్బంది ఉన్నారు.

## కొత్త 26వ) డివిజన్ అభివృద్ధికి 4 కోట్ల రూపాయలు కేటాయించాలని వినతి పత్రం అందించిన తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్

,రామగుండం పట్టణం. మన సాక్షి గొంతుక .రామగుండం పట్టణం అభివృద్ధికి మీరు 20కోట్లు రూపాయలు కేటాయించినందుకు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పట్టణ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలనిసందర్భంలో రామగుండం 20వ ( కొత్తగా 26వ)డివిజన్ ఎక్కువ స్లమ్ ఏరియా కనుక డివిజన్ అభివృద్ధికి “4 కోట్ల రూపాయలు” కేటాయించవలసిందిగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విన్నవించడం జరిగిందనిడివిజన్ లోని నూర్ నగర్ లో వాడలు , శివాజీ నగర్ వెల్డింగ్ షాప్ గల్లీ, రహమత్ నగర్, తబితా ఆశ్రమం పరిసర ప్రాంత రోడ్, భరత్ నగర్ లోని మరి కొన్ని వీధులు మరియు ఎస్ టీ కాలనీ లోని వాడల తో పాటు అక్బర్ నగర్ లోని పలు వీధులలో రోడ్లు, మరి కొన్ని డ్రైనేజీ లు నిర్మించాలని, రైల్వేస్టేషన్ ప్రధాన కాలువ అటు అక్బర్ నగర్ వరకు ఇటు ఎంపీడీఓ ఆఫీస్ వరకు పూర్తి నిర్మాణం చేయాలని, షాపింగ్ కాంప్లెక్స్, వాటర్ సంప్ నిర్మాణం 80% పూర్తియింది, మిగతా పనులు పూర్తి చేసి వెంటనే వాటిని ప్రారంభించాలని కోరుతున్నామని, డివిజన్ మొత్తం లో 84 కరెంట్ పోల్స్ అవసరం వుండగా కేవలం 25 పోల్స్ ఏర్పాటు చేయడమైంది, ఆ పోల్స్ కి వైర్ గుంజి కట్టారు కానీ పవర్ సప్లై ఇవ్వలేదు.. కరెంట్ సప్లై వెంటనే ఇప్పించలని,రైల్వే ఓవర్ బ్రిడ్జి పై కరెంట్ పోల్స్ కి డెకొరేషన్ లైట్స్ ఏర్పాటు చేయించగలరని, రైల్వేస్టేషన్ వెళ్లే రోడ్ డివైడర్స్ పై గల పోల్స్ కి కూడా డెకొరేషన్ లైట్స్ ఏర్పాటు చేయించగలరని, డివిజన్ లో మంచినీటి శాశ్వత పరిష్కారం కోసం మరో పెద్ద వాటర్ ట్యాంక్ నిర్మించాలని వినతిపత్రం లో కోరడమైనదని”, అందుకు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సానుకూలంగా స్పందించి రామగుండం అభివృద్ధి తన ధ్యేయం అని తప్పకుండ నిధులు కేటాయిస్తానని, అభివృద్ధి పనులన్ని పూర్తి చేయిస్తానని, హామీ ఇచ్చారని” తెలిపారు..





## పుష్ప 2 తొక్కిసలాట పై ఛార్జ్ షీట్ దాఖలు చేసిన పోలీసులు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 27 హైదరాబాద్ గత సంవత్సరం పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా ఆర్టీసీ ఎక్స్ రోడ్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కి సలాట ఘటనపై చిక్కడపల్లి పోలీసులు శనివారం న్యాయస్థానంలో చార్జి షీట్ దాఖలు చేశారు. మొత్తం 23 మందిపై అభియోగాలు పోలీసులు నమోదు చేశారు. ఏ వన్ గా సంధ్యా థియేటర్ మేనేజర్ ఏ 11 గా హీరో అల్లు అర్జున్ గా పేర్కొన్నారు. థియేటర్ యజమాన్యం నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగిందని వారు నిర్ధారించారు. ఈ తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మరణించగా ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడి అప్పటినుండి నేటి వరకు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసినదే.



## భక్తులతో కిలకిలలాడుతున్న కొండగట్టు



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆలయానికి స్వామివారికి ప్రీతికరమైన రోజు శనివారం భక్తులు పోటెత్తారు.ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. బేతాళ స్వామి ఆలయం రామాలయం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. లడ్డూ ప్రసాదం కౌంటర్ ఒకటే ఉండటంతో ఇబ్బంది పడిన భక్తులు అలాగే ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

## 252 జీవోను రద్దుచేసి, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ ఇవ్వాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ప్రభుత్వం వెంటనే 252 జీవోను రద్దుచేసి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులను ఇచ్చేలా చూడాలని టీయూడబ్ల్యూజే 143 హెచ్ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షులు శేఖర్ సాగర్ డిమాండ్ చేశారు. శనివారం టి యు డబ్ల్యూ జే(%ఎ%-143) జర్నలిస్టు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు జర్నలిస్టుతో కలిసి పూలమాలలు వేసి భారీ బైక్, కార్ ర్యాలీతో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు వర్కింగ్ జర్నలిస్టులకు వ్యతిరేకంగా ప్రభుత్వం తెచ్చిన 252 జీవో రద్దుచేసి, అర్హులందరికీ అక్డేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించగా, రంగారెడ్డి జిల్లాలోని మిగతా 7 నియోజకవర్గాల అధ్యక్షులు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలుపుతూ, ధర్నా చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న టి యు డబ్ల్యూ జే 143 హెచ్ జిల్లా అధ్యక్షులు శేఖర్ సాగర్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక గత ప్రభుత్వ హయాంలో పూర్వ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో దాదాపు 23 వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని, వర్కింగ్ జర్నలిస్టులకు పూర్తి వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకువచ్చిన 252 జీవో ఉందన్నారు. పెద్ద,మధ్య, చిన్న తరహా పత్రికలన్నింటిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు,ఎలక్ట్రానిక్ మీడియా,కేబుల్ ఛానల్ లో పనిచేస్తున్న జర్నలిస్టులకు సైతం ఈ జిఓతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ,నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు సైతం అక్రిడేషన్ కార్డు రాకుండా నిబంధనలు పెట్టడం జరిగిందన్నారు. కొత్త 252 జిఓ తో దాదాపు 13వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడేషన్ రాకుండా పోతాయని అన్నారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే నినాదంతో పనిచేసిన జర్నలిస్టులకు ఇక మొండిచెయే గతి అన్నారు. గత ప్రభుత్వంలో జీవో 239 ప్రకారం కేబుల్ ఛానల్ లోకి రాష్ట్ర స్థాయిలో 12 జిల్లా స్థాయిలో 4 అక్రిడేషన్లు ఇవ్వగా, ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కేబుల్ ఛానల్ పై కక్ష గట్టినట్లు రాష్ట్ర స్థాయిలో ఒక్క కార్డు కూడా ఇవ్వకుండా జీవో తేవడం అమానుషమన్నారు.252 జిఓను రద్దుచేసి, వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ అధ్యక్షుడు సూరమోని సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలోనే రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఉచిత ఇంటి స్థలాలు,ఆరోగ్యపరంగా హెల్త్ కార్డ్ ఇంకా అనేక రకాలుగా లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. టి యు డబ్ల్యూ జే 143హెజ్ యూనియన్ తోనే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు లబ్ధి పొందడం జరిగిందని, చనిపోయిన జర్నలిస్టుల కుటుంబానికి సైతం అండగా ఉండి ఆర్థికంగా సహాయం చేయడం జరిగిందన్నారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడి, జర్నలిస్టులకు అన్ని రకాలుగా న్యాయం చేసే ఏకైక యూనియన్ టియుడబ్ల్యూజే 143%ఎ% మాత్రమేనని ఆయన అన్నారు. ప్రభుత్వం 252 జీవోను సవరించి అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇచ్చేవరకు తమ యూనియన్ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హరికృష్ణ రెడ్డి, చెరుకూరి రాజు, చెరుకూరి మహేందర్, నియోజవర్గ నాయకులు, సీనియర్ జర్నలిస్టులు చీమల రామకృష్ణ యాదవ్, సూరమోని బాబు, రాపర్తి సంతోష్, నల్లోల్ల రవీందర్ రాఘవేందర్, హనుమంతు సుదర్శన్,మొగిలి శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, పసునూరి వెంకటేష్, చెరుకూరి మల్లేష్, సురేష్, దశరథ, చెనమోని గోపాల్, భూచక్రం గౌడ్, మహేష్ చారి, బుగ్గ రాములు, రామ్ చందర్, నరేందర్, యాదగిరి, నల్లోల్ల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
ఆదివారం28డిసెంబర్2025

# యువత భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 27** విద్యార్థులు, యువత భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం జిల్లాలోని లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణపై మెదక్ జిల్లా ఎస్పీ డి. వి శ్రీనివాసరావు, మానసిక వైద్య నిపుణులతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాలను నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్లబ్ ఏర్పాట్లు ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా అవగాహన కల్పించాలని, మానసిక వైద్య నిపుణులచే శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించాలని, మాదకద్రవ్యాల నియంత్రణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ రిహాబిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని, ఇన్ పేషెంట్ సేవలకు కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. మందుల దుకాణాలు, ఆసుపత్రులలో అందించే గుర్తించిన ప్రత్యేకమైన డ్రగ్స్ పై రిజిస్టర్ నిర్వహించాలని, వైద్యుల సూచన మేరకు మాత్రమే మందులు విక్రయించాలని, మత్తు మందుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ., జూనియర్, డిగ్రీ కళాశాలలలో మాదకద్రవ్యాలు, మద్యం వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థినీ, విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించాలని, గురుకులాలు, వసతిగృహాలు, అన్ని విద్యా సంస్థలలో ప్రహరీ, కారిడార్లు, పరిసరాలు స్పష్టంగా కనిపించే విధంగా సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. బెల్ట్ షాపులు, గుడుంబా స్థావరాలపై పోలీసులు, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, అకస్మాత్తుగా కార్డన్ సెర్చ్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు




# ఫిబ్రవరి రెండో వారంలో మున్సిపల్ ఎలక్షన్స్..?

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):** ఫిబ్రవరి రెండో వారంలో మున్సిపల్ ఎలక్షన్స్ జరిగే అవకాశం ఉంది? దాంతో స్థానిక శంకర్‌పల్లి మున్సిపాలిటీలో కోలాహలం మొదలైంది. స్థానికంగా కౌన్సిలర్లు, చైర్మన్ అభ్యర్థులు ప్రజలను మచ్చిక చేసుకునే పనిలో ఉన్నారు. కొందరి నాయకులు ప్రజలకు తాగునీరు ట్యాంకర్ ద్వారా సప్లై చేయుచున్నారు. కౌన్సిలర్, చైర్మన్ అభ్యర్థులు ప్రజలతో సమస్యలపై చర్చిస్తూ గడుపుతున్నారు. శంకర్‌పల్లిలో మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత మొదటిసారి సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచారు. మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత రెండోసారి ఇక్కడ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. మున్సిపాల్టీలో మొత్తం 15 వార్డులు ఉన్నాయి. బుల్కాపూర్, రామంతపూర్, శంకర్‌పల్లి, ఫతేపూర్, చిన్నశంకర్‌పల్లి ఐదు కలిపి మున్సిపాలిటీ. కౌన్సిలర్ల ఎన్నికల అనంతరం.. చైర్మన్, వైస్ చైర్మన్ లకు గట్టి పోటీ ఉంటుందని విశ్లేషకుల అంచనా. ఎవరెవరు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల తరపున, టికెట్ రానివారు రెబల్, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా బరిలో నిలుస్తారు అనేది పక్క సమాచారం. ఏది ఏమైనా నిలబడతారు అనేది కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# ఈసిసి డే అంగన్వాడి లెర్నింగ్ మేళాలో పాల్గొన్న సర్పంచ్ పర్చ రామచంద్రరావు




**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో అంగన్వాడి కేంద్రం -2 ప్రతి నెల అంగన్వాడి లెర్నింగ్ మేళా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిన్నమండవ గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రరావు పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి లెర్నింగ్ మేళా పిల్లలకు ప్రతినెల ఇలా నిర్వహించడం వలన్న ఙపకశక్తి పెరుగుతుందని అన్నారు. చిన్న వయసులోనే ప్రవేట్ పాఠశాలకు విద్యార్థులను పంపిస్తున్నారని,అలా కాకుండా అంగన్వాడి మొదలుకొని పాఠశాల స్థాయి వరకు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొనిలా చూడాలని అంగన్వాడీ టీచర్స్ ను కోరారు.పిల్లలకు పౌష్టికాహారం మంచిగా అందించాలని అన్నారు.నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఏదైనా సమస్య ఉంటే తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ రామక్రిష్ణ, ఉప సర్పంచ్ తంగిరాల మాధవి,వార్డ్ మెంబర్స్ గుండ్ల భద్రమ్మ,గుండ్ల అనిల్ కుమార్,సోంపోగు రమణమ్మ, కాశీమాల సరిత అంగన్వాడి టీచర్స్ నిర్మల,జ్యోతి మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ శబరిమలగా శంకర్‌పల్లి అయ్యప్ప దేవాలయం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం తెలంగాణ శబరిమల క్షేత్రంగా విరాజిల్లుతోంది. శబరిమలలోని అయ్యప్ప దేవాలయాన్ని తలపిస్తూ చేపట్టిన ఆలయ నిర్మాణం, స్వర్ణ శోభితమైన 18మెట్లు భక్తులందరినీ భక్తి పారవశ్యంతో ముంచెత్తుతున్నాయి. ప్రతి రోజు శంకర్‌పల్లి పట్టణ, పరిసర ప్రాంతాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాన్ని దర్శించుకుంటున్నారు.మున్సిపల్ పరిధిలో గురుస్వాములు పురం గోపికృష్ణ, ముత్తంగి రాజశేఖర్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ, అయ్యప్ప స్వామి వారి దివ్య పదునెట్టాంబడి పూజ ఘనంగా జరిగింది. ఉదయం 08:00 గం.లకు స్వామివారికి అభిషేకము, లక్షపుష్పార్చన, మంగళ హారతులు జరిగాయి.సాయంత్రం 05:45 గం.లకు పల్లకి సేవ, 6 గంటలకు దివ్య పదునెట్టాంబడి పూజా కార్యక్రమం కన్నుల పండగ జరిగింది. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. వేలాదిమంది భక్తులు పూజలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## కేటీఆర్ కి తోరూర్ లో ఘన స్వాగతం పలికిన
# బిఆర్ఎస్ కార్యకర్తలు...



**మన సాక్షి గొంతుక /తోరూర్ డిసెంబర్ 27.**మహబూబాబాద్ పర్యటనకు బయల్దేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి మార్గమధ్యంలో పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ డివిజన్ కేంద్రం పాల కేంద్రం వద్ద ఘన స్వాగతం పలికిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మాజీ జడ్పీటిసి జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళ పెల్లి శ్రీనివాస్, మండల పార్టీ కార్యదర్శి నలమాస ప్రమోద్, పట్టణ పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, తొర్రూర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమాన్ల ప్రదీప్ రెడ్డి, తొర్రూర్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కర్నే నాగరాజు, ఎస్.కె అంకుష్, రాయిశెట్టి వెంకన్న, ధరావత్ జై సింగ్, మంగళ పెల్లి ఆశయ, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 27** రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఇలంబర్తి సూచించారు.శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పి శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులతో సమీక్షించారుఈ సందర్భంగా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ ప్రమాదాలు పెరుగుతున్నాయని, ప్రజల జీవితాలను కాపాడటానికి అధికారులు, ప్రజలు కలిసి పనిచేయాలన్నారుఅతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, వాహనాల మెయింటెనెన్స్ లోపాలు ప్రమాదాలకు ప్రధాన కారణాల గా గుర్తించి, బ్లాక్ స్పాట్ల వద్ద రహదారి లోపాల సమస్యలు లేకుండా చూడాలన్నారు.బ్లాక్ స్పాట్లను గుర్తించి స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలను తగ్గించాలన్నారు.హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, డ్రంక్ డ్రైవింగ్ నిషేధించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనీ సూచించారుపాఠశాలలు, గ్రామాల్లో రోడ్డు భద్రతా వర్క్‌షాప్‌లు, సీపీఆర్ శిక్షణ ఇవ్వాలన్నారు రోడ్లపై తనిఖీలు, స్పీడ్ గన్‌లు, ఆక్రమణల తొలగింపు చేపట్టాలనీ రోడ్డు భద్రత మాసంలో ర్యాలీలు, పోటీలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు.ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలు పాటించి, వాహనాలు నెమ్మదిగా నడిపాలన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో పకడ్బందీగా రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రహదారి, ఆర్టీసీ, పోలీసు, రెవెన్యూ ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.



## జనవరి 18న జరిగే శతాబ్ది ఉత్సవాల ముగింపు

# సభను జయప్రదం చేయండి

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలంలోని సిపిఐ నాయకులు కార్యకర్తలు  సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జనవరి 18న ఖమ్మంలో పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు,ఈ సభను సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున ఊరూ వాడ కదలి జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ పిలుపునిచ్చారు. మండలంలోని రాపల్లిలో శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని కోరుతూ గ్రామ శాఖ సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏనుగు గాంధీ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26,1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో ఆవిర్భవించిందని అన్నారు.కమ్యూనిస్టు పార్టీ నిర్బంధంలోపుట్టి పెరిగిన పార్టీ అని,బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం రావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు.దేశవ్యాప్తంగా కష్టజీవులు,శ్రమజీవులు తరపున నిలబడినటువంటి పార్టీ అని తెలిపారు. వేలాదిమంది అమరుల త్యాగాలతో ఈ విజయాలు సాధ్యమయ్యాయన్నారు.ఈ వంద సంవత్సరాల ఉద్యమాలను,పోరాటాలను, విజయాలను ప్రజలకు వివరిస్తూ మరింత పట్టుదలతో సీపీఐ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.ఉత్సవాలలో రాష్ట్ర నాయకులతో పాటు,జాతీయ, ఇతర దేశ నాయకులు పాల్గొని ప్రసంగించున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు,మండల కార్యవర్గ సభ్యులు పారుపల్లి నరసింహరావు,బ్రహ్మణపల్లి ఉపసర్పంచ్ ఏలూరి రమేష్, శాఖ కార్యదర్శి ఏనుగు రామకృష్ణ,గుడిద కృష్ణ,గుడిద నరసింహ,మదుపల్లి వెంకటేశ్వర్లు,చావా గోపాలకృష్ణ,వంగాల శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.



## మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని

# మర్యాదపూర్వకంగా కలిసిన యువ నాయకుడు పగిల్ల రమేష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్గొండ జిల్లాలోని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి  నివాసంలో గుర్రంపోడు మండలం చామలేడు గ్రామానికి చెందిన యువ నాయకుడు పగిల్ల రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యుడిగా ఘన విజయం సాధించిన పగిల్ల రమేష్‌ను చైర్మన్ ఈ సందర్భంగా అభినందించారు. యువత రాజకీయాల్లోకి రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. "విద్యావంతులైన యువకులు రాజకీయాల్లో ముందడుగు వేయడం శుభపరిణామం. గ్రామాల అభివృద్ధికి యువత వెన్నెముకగా నిలవాలి. వార్డు సభ్యుడిగా ఎన్నికైన పగిల్ల రమేష్ వంటి యువకులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా కృషి చేయాలి" అని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు విద్యావంతులైన యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.తమను కలిసి ఆశీస్సులు తీసుకున్నందుకు పగిల్ల రమేష్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ, ఆయన రాజకీయ భవిష్యత్తు బాగుండాలని ఆకాంక్షించారు.



## మాజీ ఎమ్మెల్యే "కందాల ఉపేందర్ రెడ్డి"తో సుబ్లేడు

# బిఆర్ఎస్ పార్టీ నాయకులు

తిరుమలాయపాలెం, డిసెంబర్ 27 //మన సాక్షి గొంతుక//తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ ఓటమికి గల కారణాలను ఆయనకు వివరించారు. గ్రామస్థాయిలో సమన్వయ లోపం, ప్రచార వ్యూహంలో ప్రణాళిక కొరత, ప్రజల్లోకి బలంగా వెళ్లలేకపోవడం వంటి అంశాలను ప్రస్తావించారు.ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓటమి శాశ్వతం కాదని, పరాజయం విజయానికి పునాది అని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. ప్రజల నమ్మకాన్ని తిరిగి సాధించేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పార్టీ బలోపేతానికి యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ అనుభవజ్ఞులు సహకరించాలని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఐక్యత, క్రమశిక్షణతో సమష్టిగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.



## ఆమలూరులో ఘనంగా పశు ఆరోగ్య

# రక్షణ కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:మండల పరిధిలోని ఆమలూరు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం పశు జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని గొర్రెలు, మేకల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ శ్రీమతి మేకల రమణ, మేకల సత్యనారాయణ యాదవ్, ఉపసర్పంచ్ బొమ్ము బాలకృష్ణ హాజరై పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారి డాక్టర్ సాయి రామ్ చరణ్ మాట్లాడుతూ.. వర్షాకాలం, చలికాలం సమయాల్లో జీవాలకు సోకే అంతర్గత పరాన్నజీవుల వల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుందని, నట్టల మందు వేయించడం ద్వారా వాటిని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏలు స్వాతి, శ్రావ్య, ఓఎస్ రమేశ్వరమ్మ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు. పశువుల ఆరోగ్యంపై అధికారులు చూపిస్తున్న శ్రద్ధ పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



# జీవో  252 ను రద్దు చేయాలి.

జగిత్యాల జిల్లా డిసెంబర్ 27 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జర్నలిస్టుల అక్రిడేషన్స్ కోసం జారీచేసిన జీవో 252 ను రద్దు చేయాలని  టిఎస్ జె యు  వినతిపత్రం అందజేయ జిల్లా అధ్యక్షులు పేట భాస్కర్ మురళి, జి జిల గంగాధర్,కోరుట్ల ని యూనియన్ తరుపున జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాజ గౌడ్ కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పేట భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి, దీకొండ మురళి, జిల్లా సహాయ కార్యదర్శి కోయాల్కర్ నరేష్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మేన శ్రీహరి, జిల్లా ఈసీ మెంబర్ జుంజురు గంగాధర్,కోరుట్ల నియోజకవర్గ  కమిటీ కో కన్వీనర్ బెజ్జరాపు వినోద్, సభ్యులు నన్నాపు రాజు రవిరాజు తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాల ఆర్. డి. ఓ. గూడూరి శ్రీనివాస్ రావుకు

# పుట్టినరోజు శుభాకాంక్షల.

రామగుండం పట్టణం మన ,సాక్షి గొంతుక   రామగుండం, గోదావరిఖని నుండి పలు సంస్థల వారు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారుమంచిర్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి గూడూరి శ్రీనివాస్ రావు కు స్థానిక రామగుండం, గోదావరిఖని నుండి పలు స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.గతంలో ఆయన 2014 నుండి 2017 వరకు రామగుండం తహసీల్దార్ మరియు మేజిస్ట్రేట్ గా విధులు నిర్వహించినప్పుడు ప్రజలకు సేవలు అందించి ప్రజల హృదయాలలో నిలిచారు. స్వచ్ఛంద సేవ సంస్థలకు సలహాలు ఇచ్చి అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించేలా స్వచ్ఛంద సేవ సంస్థలను ప్రోత్సహించినందుకు పలు స్వచ్ఛంద సేవ సంస్థల నిర్వాహకులు ఆయనకు ప్రతి ఏడాది గుర్తు ఉంచుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఆయన ఉద్యోగం సంపాదించక ముందు ఇక్కడ గోదావరిఖని లో వారి బంధువుల ఇంట్లో ఉండి డిగ్రీ, పి. జి. చదివికొని ఇక్కడే అప్పటి ప్రముఖ ట్యూషన్ సెంటర్ ట్యూషన్ చెప్పి,ఆ తరువాత  ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం, లెక్చరర్ ఆ తరువాత తహసీల్దార్ ఉద్యోగం సంపాదించుకొని రామగుండం మండలం లో అప్పుడు తహసీల్దార్ మరియు మేజిస్ట్రేట్ విధులు నిర్వహించడం ద్వారా ప్రాంతీయ విద్యార్థుల,ప్రజల అభిమానం ప్రతి యేటా ఆయన పొందుతున్నారు.ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు దాసరి. స్వప్న మహేష్ ఆర్. డి. ఓ గూడూరి శ్రీనివాస్ రావు పుట్టినరోజు సందర్భంగా ట్రస్ట్ ఆవరణంలో మొక్కలు నాటారు.

## మృతుని కుటుంబానికి

# ఆర్థిక సహాయం



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు :నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం చామలేడు గ్రామానికి చెందిన శిలివేరు కృష్ణయ్య వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో, వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ క్రమంలో శనివారం రోజున మాజీ ఎంపీటీసీ చంద్రమౌళి ఆ కుటుంబాన్ని పరామర్శించారు.మృతుడు శిలివేరు కృష్ణయ్య భార్య బుచ్చమ్మకు చంద్రమౌళి ఆర్థిక సహాయాన్ని అందజేసి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు  మెంబర్ పగిల్ల కళ్యాణి - రమేష్,7వ  వార్డు మెంబర్ ఆవుల రాంబాబు, 8వ వార్డ్ మెంబర్ దోటి లింగమ్మ- శంకర్, బిఆర్ఎస్ నాయకులు షేక్ సిరాజ్, పగిడిమర్రి వెంకటేశం ,దోటి గణేష్, కొండ పెద్దలు, దోటి పెద్దులు , దోటి శీను , శిలివేరు యాలాద్రి, దోటి రవి,కట్ట శివ ,శిలివేరు అశోకు, శిలివేరు రామస్వామి,తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపారు.